# జీతాలు ఎప్పుడొస్తాయో!

## - ఉద్యోగులు, పింఛన్‌దారుల్లో ఆందోళన

కోట, జనవరి 6 ప్రభాతవార్త : ఎప్పటిలాగే ఈ నెల కూడా సకాలంలో జీతాలు అందే పరిస్థితి లేదు. ఒకటో తారీకున పొందడం పగటి కలగా మారింది. ఈ నెల ఆరురోజులు గడిచాయి. జీతాలు మాత్రం జమ కాలేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛన్‌దారుల్లో ఆందోళన మొదలైంది. వేతనంపై ఆధారపడి జీవిస్తున్న వారి పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాలో పోలీసులు, గ్రామ సచివాలయ ఉద్యోగుల్లో కొందరికి మాత్రమే జీతం అందినట్లు తెలుస్తోంది. కీలకమైన ఎన్‌జీఓ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు జమ కాలేదు. కనీసం సంక్రాంతి పండక్కి అయినా ఇస్తారో లేదో అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గత డిసెంబర్‌లో 13 నుంచి 25వ తేదీ వరకు దశల వారీగా జీతాలిచ్చారు. ఈ నెల కూడా అలాగే ఉంటే పండగ ఎలా జరుపుకోవాలని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు సకాలంలో రాకపోవడంతో ప్రభుత్వ ఉద్యోగులు దినదిన గండంలా జీవిస్తున్నారు. ఇంటి అద్దె, పాలు, నిత్యావసర వస్తువులు, ఔషధాలు, తదితర ఖర్చులకు చేతుల్లో డబ్బులు లేక నానా అవస్థలు పడుతున్నారు. అప్పు దొరకడం కష్టమైంది. వాహనాలు, గృహాల రుణాల నెలవారీ కంతులు కట్టడానికి అప్పులు చేస్తున్నారు. లేదంటే అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుంది. కొన్ని నెలలుగా అప్పులు చేసి కంతులు కడుతున్నారు. ప్రతి నెలా ఆలస్యం చేయడం కక్ష్య సాధింపు చర్యల్లో భాగమేనని ఉపాధ్యాయులు, పింఛన్‌దారులు విమర్శిస్తున్నారు. ఉపాధ్యాయులు, పింఛన్‌దారులే ఉమ్మడి జిల్లాలో 70వేలకు పైగా ఉన్నారు. ఎప్పటిలాగే జీతాలు ఆలస్యం కావడంపై సామాజిక మాధ్యమాల్లో పలురకాల సెటైర్లు వైరల్ అవుతున్నాయి. సార్.. మా జీతాలు సార్.. నోట్లు ముద్రించాం.. ఇంకా ఆరలేదు.. జీతాలు రాలేదు.. అప్పు దొరికింది అంటూ పోస్టులు వైరల్ అవుతున్నాయి. హాజరుపై పది నిమిషాలు ఆలస్యమైతే జీతాల్లో కోత పెడుతామంటున్నారు. పదిరోజులు జీతాలు ఆలస్యమైతే మీకు ఏమి కోత పెట్టాలంటూ బాగా వైరల్ అవుతున్నాయి.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# నాది ప్రజా పోరాటం

- ప్రజాస్వామ్యంపై దాడి చేస్తారా.. -పులివెందుల రౌడీకి భయపడను..
-రాష్ట్రం బాగుపడాలంటే సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలి
- ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు





గుడుపల్లెలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

గుడుపల్లె, జనవరి 6 ప్రభాతవార్త : 14 ఏళ్లు సిఎంగా ఉన్నా.. 14 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా.. 29 ఏళ్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా.. నాది ప్రజాపోరాటం.. పులి వెందుల రౌడీకి భయపడే ప్రసక్తే లేదని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శుక్రవారం గుడుపల్లె మండల కేంద్రంలో ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో అ క్రమంగా జిఎంనెం 1 తెచ్చి ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అడ్డుకోవడం పోలీసులకు సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి పని అయిపోయిందని రాష్ట్రం బాగుపడాలంటే సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని అందుకు ప్రజలు మద్దతు పలకాలని పేర్కొన్నారు. తన సభలు, సమావేశాలకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. పోలీసులు, సైకో కేసులు పెడితే భయపడవద్దని ప్రజలు, కార్యకర్తలకు సూచించారు. సిఎం జగన్‌రెడ్డిలో పిరికితనం వచ్చేసిందని మూడున్నర ఏళ్ల పాలనలో ప్రజలను మోసగించారని విమర్శించారు. సీఎం జగన్ సమయం దగ్గరకొచ్చిందన్నారు. తెలుగుజాతిని పైకి తేవాలనే దిశగా తాను అడుగులు వేస్తున్నానన్నారు. గతంలో సిఎంగా హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశానన్నారు. వైకాపా పాలనలో అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఆగాయని, పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. రాష్ట్రంలో ఎవరికైనా ఉద్యోగాలు వచ్చాయా ? అని ప్రశ్నించారు. గతంలో తాను సిఎంగా ఉన్నపుడు గండికోట ప్రాజెక్టు పూర్తి చేసి పులివెందులకు నీళ్లిచ్చానన్నారు. అదే కుప్పానికి హంద్రీ-నీవా నీళ్ల ఇచ్చేందుకు నాలుగేళ్ల అవుతున్నా ఇరవై కోట్లు ఖర్చు ఎందుకు సిఎం జగన్ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ, కరెంట్ చార్జీల ధరలు పెంచి అన్నింటా బాదుడే బాదుడుగా మార్చేశారన్నారు. తనహయాంలో మహిళలకు దీపం కనెక్షన్లు ఇస్తే ఇప్పుడు సిఎం జగన్ దీపాలు ఆర్పేశాడని విమర్శించారు. గతంలో తాను చేసిన అభివృద్ధి గ్రామాల్లో కన్పిస్తోందన్నారు. మంచినీటి ట్యాంకులు, రోడ్లు, ఆస్పత్రులు, ద్రవిడ వర్సిటీ, కాలేజీలు ఇలా అన్నీ తన హయాంలోనే రూపుదిద్దుకున్నాయన్నారు. కుప్పంలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అరాచకాలు చేసి గెలిచారన్నారు.

## రాష్ట్రాన్ని సిఎం జగన్ కొల్లగొట్టారు...

# ఏం చేశారని మీకు ఓట్లేయాలి

- ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు



ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత

కుప్పంరూరల్, జనవరి 6 ప్రభాతవార్త :మూడున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని సిఎం జగన్ కొల్ల గొట్టారని ఏం చేశారని ప్రజలు మరలా మీకు ఓట్లేయాలని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. గుడుపల్లె మండలం సంగనపల్లిలో ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. సిఎం జగన్ పాలనలో దేశంలో ఎక్కువ డ్రగ్స్, గంజాయి విక్రయించే రాష్ట్రంగా ఎపి మారిందనా న్నరు. ఒక్క అభివృద్ధిపని కూడా వైకాపా పాలనలో చేయలేదని విమర్శించారు. డబ్బులంతా జగన్ జేబులకు వెళ్లాయన్నారు. సిఎం జగన్‌రెడ్డి ఇష్టాను సారం వ్యవహరిస్తే కుదరదని ఇంత ఫెయిల్ అయిన సిఎంను తాను ఎప్పుడూ చూడలేద న్నారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం కూడా రాలేదన్నారు. రాజ్యాంగం రాసింది సైకో జగన్‌రెడ్డి కాదు అ ంబేద్కర్ అనేది గుర్తుంచుకోవాలన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం నలభై ఏళ్ల వెనక్కుపోయిందన్నారు. పోలీసులు సిఎం జగన్‌రెడ్డి మాటలు వింటే జైలుకు వెళ్తారన్నారు. ప్రజల ఆస్తులపై సిఎం జగన్ బొమ్మ ఎందుకని ప్రశ్నించారు. కుప్పంలో తాను ఇల్లు కట్టుకుంటూ ఉంటే అనుమతి కూడా ఇవ్వని ఈ ప్రభుత్వాన్ని ఏమనాలని ప్రశ్నించారు. కుప్పంలో గ్రానైట్ వ్యాపారులనుంచి వైకాపా నేతలు 50 కోట్లు డిమాండ్ చేశారన్నారు. తాను కుప్పం ప్రజలకు అండగా ఉంటానన్నారు. అంతకుముందు దారిలో టమోటా రైతులను పలుకరించి కొనుగోలు చేసి స్థానికులకు అందించారు. కార్యక్రమంలో నేతలు బాబునాయుడు, మునిరాజు, చంద్రశేఖర్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత ఉన్నా...

# పరిశోధనలు ఏవీ!

-వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రోత్సాహం కరువు




**ప్రభాతవార్త-తిరుపతి:**
దేశంలోనే ఎంతో ప్రాధాన్యత, ప్రత్యేక స్థానం సంతరించుకున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గత మూడున్నర సంవత్సరాలుగా పరిశోధనలకు ప్రాధాన్యతనివ్వకపోవడంతో పరిశోధనలుపడకేశాయని గుప్పుమంటోంది. ఓ వైపు ప్రభుత్వం వ్యవసాయ రంగంపై దృష్టి సారించి రైతులకు ఆధునిక మెళకువలతోబాటు వ్యవసాయ దిగుబడి పెంచే పంటలపై ఆసక్తి చూపేలా ప్రోత్సాహన్నివ్వాలని సూచిస్తోంది. ఇందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పరిశోధనలు విస్తృతంగా జరగాలని, అవసరమైన కార్యాచరణ రూపొందించాలని చెబుతున్నా ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అందుకు భిన్నంగాఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎందరో నైపుణ్యం, సీనియర్‌అనుభవం ఉన్న ఆచార్యులు, పరిశోధకులు ఉన్న ఈవిశ్వవిద్యాలయంలో ఇటీవల కాలంలో వ్యవసాయ రంగానికి సంబంధించి ఎటువంటి నూతన పరిశోధనలు, వాటి ఫలితాలుబయటకు వెలువడకపోవడం కొసమెరుపు అని చర్చ జరుగుతోంది. అడపాదడపా తూతూమంత్రంగా జాతీయ స్థాయి సదస్సులు, అంతర్జాతీయ స్థాయి సన్మానాలకు, ప్రచారాలకు మాత్రమే వారి పరిశోధనలు పరిమితం అవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతూన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో పరిశోధన కేంద్రాలు, విస్తృత స్థాయిలో వ్యవసాయ, అనుబంధ కళాశాలలు ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో అధ్యాపకులు పాఠ్యాంశాల బోధనకే పరిమితమవుతున్నారనే వ్యాఖ్యలు లేకపోలేదు. పరిశోధనలు చేయాల్సిన వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆచార్యులు ఎటువంటి పరిశోధన కార్యక్రమాలకు మొగ్గుచూపడం లేదని చెబుతూన్నారు. విశ్వవిద్యాలయంలో పలు విభాగాల ఆచార్యుల మధ్య సమన్వయం, అవగాహన లేకపోవడం ఆధిపత్యపోరు కారణంగా తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ఐసిఏఆర్, ఐసిఎంఆర్, డిఎస్టీ వంటి జాతీయస్థాయి పరిశోధనల నుంచి రావాల్సిన నిధులు అంతర్గత ఆధిపత్యపోరుతో రాష్ట్రంలోని వర్సిటీలకు పూర్తిస్థాయి నష్టం జరుగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి ఏడాది వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలు కూడా ఆశించిన స్థాయిలోనే ఉంటున్నా పరిశోధనల దిశగా ఆసక్తిచూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం కోసం గడప గడపకు



గడప గడప కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతన్న డిప్యూటీ సీఎం.

వెదురుకుప్పం, జనవరి 6 ప్రభాతవార్త : సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేయడం కొరకే గడప గడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లె పంచాయతీలో శుక్రవారం గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కమ్మకండిగ, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి ప్రజలను పలకరించి జగనన్న ప్రభుత్వం అందిస్తూన్న సంక్షేమ ఫలాలు అందుతున్న వైనంను ప్రశ్నించి తెలుసుకున్నారు. అలాగే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలు పంపిణీ చేశారు. మహిళలు ఉప ముఖ్యమంత్రిని ఘనంగా ఆహ్వానిస్తూ ఎరనీళ్ళతో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. బ్రాహ్మణపల్లె సచివాలయంలో పరిధిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతుబరోసా కేంద్ర భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిని నేరవేరుస్తూన్న ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందని, ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలను ప్రవేశ పెట్టి ప్రణాళిక ప్రకారం అమలు చేస్తున్న ఏకైక నాయకుడని స్పష్టం చేశారు. గృహాలులేని పేదలకు జగనన్న కాలనీ ద్వారా పక్కా గృహాలు, పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి చదువులు అందించడం కొరకు అమ్మఒడి, విద్యావసతి దీవెనా, విద్యా దీవెనా, నాణ్య మైన వసతుల కొరకు నాడు-నేడు పథకంలో భాగంగా కొత్త భవనాలు నిర్మాణం చేయడం, మహిళలకు ఆసరీ, చేయూత వంటి పథకాలను అమలు చేసిన ఘనత ఆయకే దక్కుతుం దన్నారు. మోసపూరిత హామిలు, వాగ్ధనాలతో ప్రజలను మోసం చేయడంకు చంద్రబాబు నాయుడు మాటలు నమ్మిమోసపోవద్దని చూచించారు. వైసీపీ ప్రభుత్వంకు ప్రజలలో వస్తూన్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రభుత్వం పై బురద చల్లెప్రయత్నాలు చేస్తుంటారని పట్టించుకోవద్దన్నారు. అభివృద్దివైపు ప్రజలు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఎంపిపి బట్టే రమణి సుబ్రమణ్యం, సర్పంచ్ బట్టే శిరీష, జడ్పీటీసీ చలం పాళ్యం సుకుమార్, మండల పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ రెడ్డి, ఎంపిడివో సుధాకర్‌రావు, తహాశీల్ధార్ పుల్లా రెడ్డి, నాయకులు ధనంజేయులు రెడ్డి, మాధవరావు, బండి హేమసుందర్ రెడ్డి, మేలిపాటి పురుషోత్తం, శ్యామల, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం పనులు...

# వెంటనే పూర్తి చేయండి : కమిషనర్



తిరుపతి కార్పొరేషన్, జనవరి 6 ప్రభాతవార్త : ఇండోర్ స్టేడియం పనులు గడువులోపు పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్, తిరుపతి స్మార్ట్ సిటీ ఎండి అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. ఇందిరా మైదానం వద్ద నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనులను శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. పనులు చాలా ఆలస్యంగా జరుగుతుండడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇచ్చిన గడువులోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని లేకుంటే బిల్లు మంజూరు చేయనని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ ఈ ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తి అయితే క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఈ ఇండోర్ స్టేడియంలో షటిల్, కబడి, బాస్కెట్ బాల్, జిమ్నాయిజం కోర్టులు ఉంటాయన్నారు. త్వరగా పనులు పూర్తి చేసి ఏ ఇండోర్ స్టేడియంను క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తామన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ బాలాజీ, అనిల్, కాంట్రాక్టర్ ఉన్నారు.

# కార్మికుల సంక్షేమమే మా ధ్యేయం

ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్, జనవరి 6 ప్రభాతవార్త : కార్మికుల సంక్షేమమే మా ధ్యేయమని, వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు, డ్రైవర్‌లకు బట్టలు, నూనెల, చెప్పులు, సోపులతో కూడిన కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర పాలక సంస్థలో పని చేస్తున్న 1392 మంది పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లకు ఒక్కొక్కరికి 3100 రూపాయిలు విలువ చేసే బట్టలు, నూనె, చెప్పులు, సోపులు సుమారు 43 లక్షల రూపాయిలు వెచ్చించి అందిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా కార్మికులకు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇవి కూడా ఎంతో నాణ్యత ఇస్తున్నామన్నారు. కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ నగర పరిశుభ్రతకు అహర్నిశలు కృషి చేస్తున్న కార్మికులకు కావాల్సిన అన్ని పసతులు కల్పిస్తున్నామన్నారు. అందులో భాగంగా సంక్రాంతి పర్వదినాన వారికి బట్టలు, సోపులు, నూనె, చెప్పులు, మగవారికి ప్యాంటు, షర్టు, ఆడవారికి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ఆర్‌ఓకెఎల్. వర్మ, మేనేజర్ చిట్టిబాబు, డిఈ విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో...

# శివయ్య జన్మ నక్షత్ర అభిషేకాలు

-విశేష సంఖ్యలో భక్తుల దర్శనాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నటరాజస్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, జవవరి 6 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో భోళా శంకరుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వెలసిన మూల విరాట్టుకు విశేష అభిషేకాలు అలంకారాలు జరిపారు. శివయ్య జన్మ నక్షత్రమైన ఆరుద్ర సందర్భంగా ఆలయంలో శుక్రవారం వేకువ జాము నుంచి విశేష కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జాము 3గంటల నుంచే దర్శనానికి అనుమతించారు. గోపూజ జరిపి జేగంట, శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి సర్వదర్శనానికి అనుమతించారు. సూర్యోదయానికి ముందు స్వామి గర్భగుడిలో మూలవిరాట్టుకు ముందు ఉద్దిపిండితో తయారు చేసిన శివలింగానికి నెయ్యితో అభిషేకం జరిపారు. విశేష అభిషేకాన్ని తిలకించుటకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ఇఒ వికె సాగర్ బాబు పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున భక్తులు హాజరై ఉత్సవాల్ని తిలకించారు. తరువాత ఆలయంలోని నటరాజస్వామి ఆలయం ఎదురుగా విశేష సంఖ్యలో షోడషాభిషేకాలు నిర్వహించారు. సూరి గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు జరిపారు. అంతకు ముందు అక్కడ హోమాలు నిర్వహించారు. ఆలయ గురుకుల్ డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ శాస్త్రోక్తంగా పూజలు హోమాలు నిర్వహించారు. కలశాల్లోని నీటితో అభిషేకాలు జరిపారు.

**గ్రామోత్సవం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే ఆరుద్ర సందర్భంగా నటరాజస్వామికి అభిషేకాలు నిర్వహించిన తరువాత గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం పట్టణంలో నటరాజస్వామిని అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపుతో పాటు ఆలయ ఉప ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ పాల్గొన్నారు. ఉత్సవం అంగ రంగ వైభవంగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో నాలుగుమాడా వీధుల్లో సాగింది. ఆరుద్ర సందర్భంగా అభిషేక సేవలు రద్దు అయ్యాయి. అయితే రాహుకేతుదోష నివారణ పూజలు మాత్రం యథాతథంగా జరిగాయి. అభిషేక సేవల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆర్డీవో కెఎస్. రామారావు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ఏర్పాట్లను ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, వెంకటముని పర్యవేక్షించారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు ఈనెల 8న స్క్రీనింగ్ పరీక్ష

-14 కేంద్రాలలో హాజరుకానున్న 7915 మంది అభ్యర్థులు -డిఆర్వో శ్రీనివాసరావు

తిరుపతిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త: గ్రూప్-1 అభ్యర్థులకు ఈనెల 8న 14 కేంద్రాలలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నామని, ఈ పరీక్షకు 7915 అభ్యర్థుల హాజరు కానున్నారని డిఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎపిపిఎస్సి గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షల నిర్వాహణపై కో-ఆర్డినేటర్, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్.వెంకటరావు, సెక్షన్ ఆఫీసర్ జయలక్ష్మిలతో కలిసి జిల్లా లైజింగ్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ ఎపిపిఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష రెండు సెషన్స్‌లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరక నిర్వహిస్తున్నామని, పరీక్షల కస్టోడియన్ కనకనరసారెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు. అభ్యర్థులు సౌకర్యార్థం కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉప తహాశీల్దార్ లక్ష్మీనారయణ 9493224133, చెంచయ్య 9676928804, శ్రీరాజ్‌కుమార్ 9642530032 నెంబర్స్‌ను అభ్యర్థులు సంప్రదించి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పరీక్షా సమయానికి గంట ముందు నుండి అనుమతి ఉంటుందని, అలాగే 15 నిమిషాల ముందు ప్రధాన గేట్లు మూసివేస్తాని ఆపై ఎట్టిపరిస్థితులలో అనుమతిలేదన్నారు. స్క్రీనింగ్ పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులక అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులను నడుపుతుందన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ఎపిఎస్పిడిసిఎల్ చూడాలని ఆదేశించారు.

## భక్తులకు అందుబాటులో ఆప్కాన్స్ అతిథి గృహం

**తిరుమల,జనవరి 6(ప్రభాతవార్తప్రతినిధి:**



భక్తులకు తిరుమలలో మరిన్ని గదులు అందుబాటులో తీసుకురావడానికి చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం పద్మావతి విచారణ కార్యాలయం భవనాల ప్రాంగణంలోఆప్కాన్స్ సంస్థ12 గదులు తో నిర్మించిన అతిథిగృహాన్ని ఛైర్మన్ సుబ్బారెడ్డి ప్రారంభించారు.

## గంగమ్మ ఆలయంలో వైభవంగా పుష్యపూర్ణిమ పొష్యలక్ష్మి ఉత్సవం

**తిరుపతి,జనవరి 6(ప్రభాతవార్త:**



తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో శుక్రవారం పుష్యపౌర్ణమి పొష్యలక్ష్మి ఉత్సవం వేడకగా జరిగింది. ఉదయం 6గంటలకు శుక్రహోరలో మహాలక్ష్మి ప్రయుక్త చండీహోమం ప్రారంభమైంది. ఉదయం 9గంటలకు మహాపూర్ణాహుతితో చండీహోమం ముగిసింది. ఈ సందర్భంగా గంగమ్మ ఆలయ పున:నిర్మాణానికిభూమి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ ఈ భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో తిరుపతిఎమ్మెల్యేభూమనకరుణాకర్‌రెడ్డి,నగరపాలకమేయర్‌డాక్టర్‌ఆర్.శిరీష,ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య, వైసిపి నాయకులు, కార్పొరేటర్లు, టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాయలసీమ రంగస్థలి కళాకారులు ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు కూడా తమవంతుగా వివిధ వేషధారణల్లో ఆలయంకు చేరుకుని అమ్మవారి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాస్ ఉద్యోగుల రక్తదాన శిబిరం

**తిరుపతి, జనవరి 6 ప్రభాతవార్త:**



రాష్ట్రీయ సేవా సమితి (రాస్)సేవా నిలయంలో అన్ని విభాగాల ఉద్యోగులు, మహిళాసంఘాలు శుక్రవారం ఉదయం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. రాస్ పూర్వపు ప్రధాన కార్యదర్శి దివంగత పద్మశ్రీ గుత్తా మునిరత్నం జయంతి సందర్భంగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటరత్నం, డైరెక్టర్ వి. నాగరాజు, యువరాజ్, మోహన్, భాను, కవిత, నాగమణి, నందిని, రుయా ఆస్పత్రి రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పత్తిపాడు ఎంఎల్ఏ పూజలు

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శుక్రవారం గుంటూరు జిల్లా పత్తిపాడు శాసనసభ్యుడు పర్వతశ్రీ పూర్ణ చంద్రప్రసాద్ కుటుంబసభ్యులతో శివయ్య సేవలో పాల్గొన్నారు.వారికి ఆలయమర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.ఏర్పాట్లను ఎఇఒ సతీష్‌మాలిక్, పిఆర్‌ఓ పార్థసారధి రెడ్డి, ఎపిఆర్‌ఓ సుదర్శనం రెడ్డి పర్యవేక్షించారు.

## శిఖర కలశం మాయం.. పరుగులు తీసిన ఛైర్మెన్

**శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కైలాసగిరుల్లోని మార్కండేయ తీర్థంలో వెలసిన ఆలయంనుఇటీవలే జీర్ణోద్ధారణ గావించి పూజలు నిర్వహిస్తున్నారు.ఈ ఆలయ శిఖరంపై ఏర్పాటు చేసిన కలశంమాయమైనట్లు సమాచారం అందటంతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులుతీసారు.అక్కడ ఆలయ పైభాగంలోని ఏర్పాటు చేసిన కలశం మాయమవటంను గమనించిన ఛైర్మెన్‌వెంటనేఆలయాధికారులకుఅక్కడకలశం ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు.

## నటరాజు, గౌరమ్మ గ్రామోత్సవాలు

**శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేకత చోటు చేసుకోగా నటరాజ స్వామికి అభిషేకాల అనంతరం పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంతో పాటు ఆలయ ఇన్స్ పెక్టర్ హరియాదవ్ దఫేదార్ రాజ తదితరులు పాల్గొన్నారు.

## వరిపంటలో తెగుళ్ళపై అప్రమత్తంగా ఉండాలి..ఏఓ

**తొట్టంబేడు, జనవరి 6 ప్రభాతవార్త :**



వరిపంటలో తెగుళ్ళపై అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పూడి, కొన్నలి, కనపర్తి గ్రామాల్లో ఆయన వరిపంటపొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంటియు-1224 రకంలో సుడిదోమ, ఆకుమచ్చతెగులు, అగ్గితెగులు సోకి ఉన్నాయన్నారు.గ్రామ వ్యవసాయ సహాయకురాలు కవిత, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధికలాభాలు

**తొట్టంబేడు, జనవరి 6 ప్రభాతవార్త :**



ప్రకృతి వ్యవసాయంతో తక్కువపెట్టుబడి పెట్టి అధిక లాభాలు పొందవచ్చని తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ మునిరత్నంనాయుడు తెలిపారు. మండలంలోని పెద్దకనపర్తి, పూడి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్దతులలో సాగుచేస్తున్న వరి పంటను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే వరి ధాన్యాలను తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా చేయనున్న పూడి గ్రామానికి చెందిన రైతులు శ్యామ్ సుందర్, బాబునాయుడు, కనపర్తి, నరేంద్రనాయుడు, సుధాకర్‌నాయుడులతో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంలో వరి పంట పండిస్తున్న రైతులకు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాగమ్మ, హేమలత, వెంకటేశ్వర్లు, ధనంజయులు, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సంక్రాంతి వెలుగులు జిలుగులు

**తొట్టంబేడు, జనవరి 6 ప్రభాతవార్త :**



సంక్రాంతి పండుగ వచ్చిందంటే ప్రతి ఒక్కరికీ సంబరమే. దీంతో గ్రామాల్లో సంక్రాంతికి వీధిదీపాలతో వెలుగులు నింపుతున్నాయి. దీంతో ప్రజల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. మండల కేంద్రమైన తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని చిలకావారికండ్రిగ, బంగారమ్మ కాలనీ, ఈదుల గుంట, రామచంద్రాపురం, బీడికాలనీ, తొట్టంబేడు, సిఆర్ఎన్ కండ్రిగ గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా విద్యుత్ దీపాలను సర్పంచ్ సుబ్బయ్య సహకారం తో రెండు రోజులుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసన సభ్యుడుబియ్యపు మధుసూధన్‌రెడ్డి సహకారంతో విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## తొండమనాడు ఆలయంలో ఆర్‌పి పట్నాయక్

**శ్రీకాళహస్తిరూరల్,జనవరి 6 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో వెలసిన అభయవెంకటేశ్వరస్వామి ఆలయానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. శుక్రవారం సంగీత దర్శకుడు, నటుడు,గాయకుడు ఆర్‌పి పట్నాయక్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత ఆయనకు స్వామి వారి ప్రసాదాలను అందించారు.

## రాస్‌చే ఉచిత వైద్యశిబిరం

**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామంలో శుక్రవారంరాస్ సారధ్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాస్ టాటాట్రస్టు సంయుక్తంగా ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్రీయ సేవా సమితి కార్యదర్శి గుత్తా మునిరత్నం 87వ జయంతి సందర్భంగా రాస్ వృద్ధాశ్రమంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. పొదుపు శిబిరాల సౌకర్యార్థం రాస్, టాటా ట్రస్టు వారిచే ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తొండమనాడు సర్పంచ్ బర్రె హేమభూషణరెడ్డి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. 177 మంది మహిళలకు నోటి, గర్భ,బిపి,షుగర్‌కు సంబంధించి వైద్యపరీక్షలు జరిపారు. ముందస్తు జాగ్రత్తల గురించి అవగాహన కల్గించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎపి సీడ్స్ డైరెక్టర్ భక్తవత్సల రెడ్డి, డాక్టర్ భార్గవ్,మెహతాజ్, రెడ్డికుమారి, శివ,చైతన్య రాస్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ అదికారి సుబ్బారావు, హరికృష్ణ, పల్లవి,విజయలక్ష్మి,జోత్స్న,స్వరూప,క్లస్టర్ లీడర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ సమస్యలను పరిష్కరించండి

**శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త :**



సచివాలయ మహిళా పోలీసు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, సంయుక్త కార్యదర్శి మధులతలు శుక్రవారం ప్రభు త్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మహిళా కమిషనర్ వాసిరెడ్డి పద్మని కలసి మహిళా పోలీసుల సమస్యల గురించి ప్రత్యేకంగా వివరించారు. మహిళా పోలీసుల సమస్యల ను స్వయంగాఆరా తీసి మనకు బాసటగా ఉంటాననిభరోసా కల్పించారు. త్వరలో సమగ్ర మహిళా పోలీసు చట్టం కోసం విజ్ఞప్తి చేయగా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## అరగొండ-చెన్నై ఆర్టీసీ బస్సును పునరుద్దరించండి

**తవణంపల్లె, జనవరి 6 ప్రభాతవార్త:**

అరగొండ-చెన్నై ఆర్టీసీ బస్సు ను ప్రయాణీకుల సౌకర్యార్థం వెంటనే పునరుద్దరించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో అరగొండ నుండి చెన్నై వరకు ఎక్స్‌ప్రెస్ సర్వీసుగా ఆర్టీసీ బస్సు నడుస్తుండేది. దీనితో మండలం నుండి తమిళనాడులోని రాణిపేట, వాలాజాపేట, చెన్నై వెళ్ళే ప్రయాణీకులకు ఎంతో ఎంతో సౌకర్యవంతంగా వుండేదని మండల ప్రజలు తెలిపారు. మండలంలోని అరగొండ, తవణంపల్లె పరిసర ప్రాంతాల నుండి విద్య, వైద్య, ఉపాధి, ఉద్యోగ అవసరాల నిమిత్తం ప్రయాణీకులు చెన్నైకు ప్రతిరోజూరాకపోకలుసాగిస్తుండేవారు.అయితే గత కొంత కాలంగా ఈబస్సు సర్వీసును రద్దు చేయడంతో చెన్నైవెళ్ళేప్రయాణీకులు,చిత్తూరు,వేలూరుల నుండి వెళుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు.

## మెరుగైన వైద్యసేవలతో రాణించాలి :విజిలెన్స్ డిఈఈ

**చంద్రగిరి, జనవరి 6 ప్రభాతవార్త:**



పేదవారికి కార్పోరేట్ వైద్యం అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని విజిలెన్స్ డిఈఈ నాగసురేష్ అన్నారు. స్థానిక (ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి) సామాజిక ఆరోగ్య కేంద్రంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. విజిలెన్స్ తనిఖీలపై ఆయన సాధారణ తనిఖీలలో భాగమే అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జియాలజిస్ట్ ధనుజయ, ఎస్ఐ రామకృష్ణ నాయక్, ఇన్‌చార్జ్ డాక్టర్ హరిప్రసాద్, హెడ్‌నర్స్ కళావతి పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి దాతల ఔదార్యం

**చంద్రగిరి, జనవరి 6 ప్రభాతవార్త:**



చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు తమ ఔదార్యం చూపారని ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక పిచ్చి జనార్ధన్ రెడ్డి, విశాలాక్షి దంపతులు శుక్రవారం రూ.10 లక్షలు చెక్‌ను అందజేసినట్లు ఆయన తెలిపారు. అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భక్తులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దాతలకు ఆలయ ఛైర్మన్‌తో పాటు ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాదిరి ధనంజయ రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సి.ఎం.కేశవులు (డాక్యుమెంట్ రైటర్ బుజ్జి), పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పేదలకు పంచండి.

**రామచంద్రాపురం, జనవరి 6 ప్రభాతవార్త:**



వ్యవసాయానికి అనువైన ప్రభుత్వ బీడు భూములను గ్రామీణ నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని గ్రామీణ పేదల సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి భాస్కర్ కోరారు. శుక్రవారం రామచంద్రాపురం ఎస్టీ కాలనీ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు గ్రామీణ పేద ప్రజలతో కలసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ జి.సి.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేరులతో మాట్లాడుతూ మండలంలో వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు నిరుపయోగంగా వున్నట్లు తెలిపారు. ఈ భూములను బడుగు, బలహీన వర్గాలకు పంచిపెట్టి పేదరికాన్ని నిర్మూలించాలని కోరారు.

## నాలుగు నెలల జీతాలు లేకుంటే మేము ఎలా బతకాలి

**- 108 కార్మిక సంఘం నాయకుల ఆవేదన**

కేవీబీ పురం, జనవరి 6 ప్రభాతవార్త: గత నాలుగు నెలలుగా జీతాలు రాలేదంటే మా కుటుంబాలు మేము ఎలా పోషించుకోవాలని 108 కార్మికుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ప్రభుత్వాస్పత్రి వద్ద 108 కార్మికుల సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మేము 24 గంటలు డ్యూటీ చేస్తామని, అలాంటి ప్రాణాలు కాపాడే మాకు గత నాలుగు నెలలుగా జీతాలు రాలేదంటే మా కుటుంబాలు మేము ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ నాయకులు మమ్మల్ని గుర్తించాలని వారు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండదు

**రేణిగుంట, జనవరి 6 ప్రభాతవార్త:**

శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేణిగుంట ఏపీ ఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్స్ ఎం.ప్రభాకర్ తెలిపారు. రేణిగుంట, తూకివాకం, కరకంబాడి, ఎలమండ్యం, గువరాజుపల్లె, గాజులమండ్యం సబ్‌స్టేషన్‌ల్లో మెయింటెనెన్స్, విద్యుత్ లైన్లకు అడ్డు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడం మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరాను ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## క్రీడా మైదానాలకు లక్ష కోట్లు కేటాయించాలి

**రేణిగుంట, జనవరి 6 ప్రభాతవార్త:**



దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం క్రీడా మైదానాల నిర్మాణానికి లక్ష కోట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ఓబీసీ జిల్లా యువసేన అధ్యక్షుడు వెంకటాద్రి యాదవ్ విజ్ఞప్తి చేశారు. దేశంలోని యువకుల ఆరోగ్య శక్తి మెరుగుపడాలంటే క్రీడా మైదానాల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి మండలంలోమూడు క్రీడా మైదానాల ఆవశ్యకత ఉందన్నారు.

## తహసీల్దార్ సేవలు అభినందనీయం

**రేణిగుంట, జనవరి 6 ప్రభాతవార్త:**



రేణిగుంట తహసీల్దార్ శివప్రసాద్ నిష్పక్షపాతంగా మండల ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కృష్ణ కితాబిచ్చారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తమ సంఘ సభ్యులతో శివప్రసాద్‌ను అంబేద్కర్ స్టార్ కృష్ణ ఘనంగా సత్కరించారు. తహసీల్దార్‌తో పాటు ఆర్ఐ దిలీప్, సర్వేయర్ సురేష్, వీఆర్‌వో చంద్రశేఖర్‌లకు అంబేద్కర్ చిత్రపటాలు అందజేశారు. బహుజన సంఘం నాయకులు వాసు, గాలి రవి, చలపతి, శీను, బాలకృష్ణ, రాజా, చంద్ర, భరత్, నల్లయ్య తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం...

**నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య ఎన్. రజిని**

**తిరుపతి (విద్య), జనవరి 6 ప్రభాతవార్త :**



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా ఆచార్య ఎన్. రజిని వర్సిటీ ఉపకులపతి చాంబర్లో ఆచార్య దువ్వూరు జమున చేతుల మీదుగా గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఆరు సంవత్సరాలకు పైగా రిజిస్ట్రార్‌గా పని చేసిన ఆచార్య డిఎం మమత పదవీకాలం ముగియడంతో నాక్ పర్యటన దృష్ట్యా వారం రోజులు కాలం పొడిగింపు చేయడం జరిగింది. పొడిగింపు కాలం కూడా ముగియడంతో మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ పదవి ఖాళీ ఏర్పడింది. దీనితో వర్సిటీలోని హోమ్ సైన్స్ విభాగానికి చెందిన సీనియర్ ఆచార్యులు ఆచార్య ఎన్. రజినిని మంగళవారం జరిగిన పాలక మండలి సమావేశంలో నూతన రిజిస్ట్రార్‌గా నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా వర్సిటీలోని అధ్యాపకులు ఆచార్య కాత్యాయని, డాక్టర్ శ్రీరజిని, ఆచార్య సారా సరోజిని, ఆచార్య భారతి, బోధనేతర సిబ్బంది, ఉద్యోగులు, టిబిఐ ఇంక్యుబేషన్ సెంటర్ సిబ్బంది, ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, మేనేజ్మెంట్ కళాశాల సిబ్బంది పలువురు పుష్పగుచ్ఛం, దుశ్శాలువలతో ఆమెకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజినిమాట్లాడుతూవర్సిటీలోఏవైనా సమస్యలను దృష్టికి వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## మహిళలకు వాప్, డోర్ మాట్స్‌పై శిక్షణ

**తిరుపతి (విద్య), జనవరి 6, ప్రభాతవార్త :**



మహిళా కోయిర్ యోజన స్కీం ద్వారా, కాయరు బోర్డు వారి సౌజన్యంతో, రూరల్ ఆక్షన్ ఫార్ సోషియల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో సీ. రామాపురం ఎస్.సీ కాలనీలో 20 మంది మహిళలకు వాప్, డోర్ మాట్స్ ట్రెనింగ్ డిసెంబర్ 1,2022 నుండి 31.1.23 వరకు జరుగుతున్నదని సంస్థ చీఫ్ ఫంక్షనరీ చిట్టిబాబు తెలిపారు. ఇదే కాకుండా ట్రెనింగ్‌ల్లో శిక్షణా అనంతరం సర్టిఫికేట్ ఇవ్వబడుతుందని, అలాగే బ్యాంక్ ద్వారా వీరికి లోన్స్ ఇప్పించేలా కూడా చూస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ఇచ్చిన శిక్షకురాలు పద్మావతి, ట్రెనీస్ వసుందర, వేణి, శిరీష, రూపవతి, సరస్వతి, 20 మంది మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 11న అండర్ 19 ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ సెలక్షన్స్

**తిరుపతి (క్రీడ), జనవరి 6 ప్రభాతవార్త :**

ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదిన బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు ఎస్‌వి జూనియర్ కళాశాల మైదానం తిరుపతి నందు చిత్తూరు జిల్లా అండర్ 19 అథ్లెటిక్స్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. జయరామయ్య తెలిపారు. ఇక్కడ ఎన్నిక కాబడిన వారు శ్రీకాకుళంలో రాష్ట్ర పోటీలకు ఈ నెల 20 నుంచి 23వ తేది వరకు నిర్వహించే పోటీలలో పాల్గొంటారన్నారు.

## విశ్వం సైనిక్ 2023 మోడల్ టెస్టుకు విశేష స్పందన

**తిరుపతి (విద్య), జనవరి 6 ప్రభాతవార్త :**



స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు శుక్రవారం నిర్వహించిన సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ మోడల్ టెస్టుకు రాష్ట్ర నలుమూలల నుంచి 689 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని విశ్వం విద్యా సంస్థలు అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలియజేసారు. జాతీయ స్థాయిలో జనవరి 8న జరుగు ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్షను పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నమూనా పరీక్ష రాయడం వలన రేపు రాయబోయే ప్రవేశ పరీక్ష సులభంగా రాయడమే గాక, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, మంచి ర్యాంకు సాధించేందుకు ఉపయోగపడతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాధ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జానపద నృత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి

**తిరుపతి (విద్య), జనవరి 6, ప్రభాతవార్త :**

యూత్ ఫెస్టివల్ చివరి రోజు మైమ్‌లో ఆసక్తికరమైన ప్రదర్శనలు జరిగాయి. చాలా విశ్వవిద్యాలయాల ప్రధాన ఇతివృత్తం మహిళలపై అకృత్యాలు, సామాజిక హింస, గృహ హింసతో సహా, మహిళలపై హింస గురించి యువత తెలుసుకోవడం ఎంత ముఖ్యమైందని చూపిస్తుంది. కేరళ యూనివర్సిటీ ఆఫ్ ఫిషరీస్ అండ్ ఓషన్ స్టడీస్, ప్రమాదం, అనిశ్చితతో నిండిన మత్స్యకారుల కష్ట జీవితాలపై మైమ్‌ని ప్రదర్శించింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం జంగిల్ అనే థీమ్ పై మైమ్‌ను ప్రదర్శించింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వారు గంగమ్మ జాతరలో గిరిజన జానపద నృత్యాన్ని ప్రదర్శించారు. ప్రతి ఈవెంట్‌లో చాంఫియన్‌షిప్ అంటే సాహిత్యం, సంగీతం, నృత్యం, థియేటర్, లలిత కళలుఅందించబడుతాయి.యూత్‌ఫెస్టివల్‌లోఓవరాల్ చాంఫియన్‌షిప్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

# తిరుపతి డివిజన్

## 108 ఉద్యోగులను కాంట్రాక్టర్ ఉద్యోగులుగా గుర్తించాలి

**కేవీబీపురం, జనవరి 6 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కేవీబీ పురం పీహెచ్‌సీ పరిధిలో శుక్రవారం 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారం జరగాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 108 ఉద్యోగులకు వస్తానే కోర్కెలను డిమాండ్లను తీరుస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంత వరకు ఆ హామీలు నెరవేరలేదని డిమాండ్ చేశారు. 108 ఉద్యోగులను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని ఏఈఎంఎస్ సంస్థ తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకుని, నెలసరి జీతాలను రెగ్యులర్‌గా నెల నెలా ఇవ్వాలని ఆ నెలసరి జీతంపై ఆధారపడి మా కుటుంబాలను మేము పోషించుకుంటున్నా మని అలాంటప్పుడు నెలసరి జీతం రాకపోతే మా పరిస్థితి ఎలాంటిదని ఇప్పటికి సుమారు 5,6 నెలలు జీతాలు ఇవ్వలేదని రెగ్యులర్‌గా ఏ విధంగా చర్యలు చేపట్టాలని అందరిని కాంట్రాక్టుగానే కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాపై కరుణించాలని వారు డిమాండ్ చేస్తూ వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మహేష్, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ 1938 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**నారాయణవనం, జనవరి 6 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎపిటిఎఫ్)1938 క్యాలెండర్, డైరీని స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఇఓ భారతి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేంద్ర, మావిళ్లయ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు కుప్పయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పిజి కన్నప్ప, మండల నాయకులు యుగంధర్‌యాదవ్, డిటి శరవణ, టీచర్లు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నాయకురాలు మృతికి ఎమ్మెల్యే సంతాపం

**నారాయణవనం, జనవరి 6 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని నారాయణ వనం మేజర్ పంచాయతీ పాత బజారువీధికి చెందిన వైసీపీ సీనియర్ నాయకురాలు గుడ్డల అమ్మన్నమ్మ శుక్రవారం మృతి చెందారు. ఆమె మృతి వార్తను తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, ఎంపిపి పి దివాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పి సుదర్శన్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ ఇ సొరకాయులు, డిసిసిబి డైరెక్టర్‌ఊరప్ప,కోఆప్షన్‌మెంబర్‌సోడామణిరెడ్డి, మోహన్, మనోహర్ తదితరులు ఘన నివాళి అర్పించారు.

## పద్మావతీ అమ్మవారికి ఘనంగా ఊంజల్‌సేవ

**నారాయణవనం, జనవరి 6 ప్రభాతవార్త :**



నారాయణవనంలోని కల్యాణ వెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని తిరుప్పావై సేవలతో మేల్కొలిపి, సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అమ్మవారిని ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయ హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## నేటి నుంచి గోదాదేవి ఉత్సవాలు

**నారాయణవనం, జనవరి 6 ప్రభాతవార్త :**

నేటి నుంచి నారాయణవనంలో వెలసిన పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో కొలువుదీరిన గోదాదేవి(ఆండాల్ అమ్మవారు) ఉత్సవాలు జరుగుతుందని ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. ఈ ఉత్సవాలు ఏడురోజుల పాటు జరుగుతుందని, ప్రతిరోజు ఉదయం అమ్మవారిని గ్రామవీధుల్లో ఊరేగించడం జరుగుతుందన్నారు.

## ప్రజాప్రతినిధులు ఇళ్ళ వద్ద డ్రై డే

**నగరి, జనవరి 6 ప్రభాతవార్త:**



పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణలో భాగంగా శుక్రవారం ప్రజాప్రతినిధుల ఇళ్ళ వద్ద డ్రైడే పాటించాలన్న నిబంధనల మేరకు నగరి మున్సిపల్ సిబ్బంది, వైద్యాధికారులు మంత్రి రోజా ఇంటి వద్ద డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మంత్రి నివాసం వద్దకు వెళ్లిన వారు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉందా, పూల కుండిల్లో నీరు నిల్వ ఉందా అని పరిశీలించారు. కార్యక్రమంలో పుదుపేట యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. లక్ష్మీప్రియ, సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్‌బాబు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## ఈ నెల 15 లోపు రైతులు ఈకేవైసీ చేసుకోవాలి

**నగరి, జనవరి 6 ప్రభాతవార్త:**

పీఎం కిసాన్ లబ్ధి పొందడానికి ఈ నెల 15వ తేదీ లోపు రైతులు ఈకేవైసీ చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లోను ఫార్మర్ ఈకేవైసీ యాప్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## పురవీధుల్లో ఊరేగిన శ్రీ నటరాజస్వామి

**పుత్తూరురూరల్, జనవరి 6 ప్రభాతవార్త:**



పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వరస్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా (ఆరుద్ర ఉత్సవం) శ్రీ శివగామిసమేత శ్రీ నటరాజస్వామి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయంలోని సదాశివునికి కామాక్షి దేవికి ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారికి అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం ఉభయదాతలుగా దంపతులు చిట్టమూరు రమేష్‌బాబు(పురోహితులు), ధనలక్ష్మి చిట్టమూరు ప్రసాద్‌బాబు, చిట్టమూరు నాగరాజు, చిట్టమూరు సురేష్, చిట్టమూరు హరికిరణ్, చిట్టమూరు సుమన్, రాజశేఖర్‌లు ఉభయ దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కొడగంటి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్ళను దూషించిన వారిని కఠినంగా శిక్షించాలి

**పుత్తూరురూరల్, జనవరి 6 ప్రభాతవార్త:**



స్వేచ్ఛ హక్కును దుర్వినియోగం చేస్తూ హిందూ దేవుళ్ళను అయ్యప్పస్వామిని, సరస్వతీదేవిని దూషిస్తూ ప్రసంగాలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న బైరి నరేష్, రేంజర్ల రాజేష్‌ల తీరును నిరసిస్తూ పుత్తూరు అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధులు, పుత్తూరు బజేపీ నాయకులు, స్వయం సేవకులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఈశ్వరగుడి ప్రాంగణం అయ్యప్పస్వామి గుడి నుంచి ర్యాలీగా బయలుదేరి భారత్ మాతాకి జై భారత వ్యతిరేక శక్తులు నశించాలి,దుండగులనుశిక్షించాలనినినాదాలతోఅంబేద్కర్‌విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రంసమర్పించారు.పుత్తూరు అయ్యప్పసేవా సంఘం నాయకులు మునస్వామినాయుడు, పి.సుబ్రహ్మణ్యం, జె.కె.మేఘనాథ్, మునికృష్ణయ్య, నరసింహరాజు, పుత్తూరు భారతీయ జనతా పార్టీ నాయకులుకోటకొండ బాబు, హరి, శ్రీధర్‌నాయుడు, మేకల సుబ్రహ్మణ్యం, వెంకటేష్, రామమూర్తిరాజు, ఏకల్ అభియాన్ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున్, అయ్యప్పస్వామి భక్తులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ!

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 6 ప్రభాతవార్త:**



శుక్రవారం ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డిని విశ్రాంత ఉద్యోగులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన చేతుల మీదుగా ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరింపచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ తిరుపతి డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్,పర్సనల్ ఆఫీసర్ పార్థసారధి,ఏపిఎస్‌ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు జెఎంఆర్.నాయుడు,రీజనల్ నాయకులు ఎస్.శేషాద్రి,ఆర్ఎస్.రాజు అలాగే వివిధ డిపోలకు చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## రేపు 'మహతి'లో 108 భక్తి పాటల కార్యక్రమం!

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 6 ప్రభాతవార్త:**



8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక 'మహతి' కళాక్షేత్రం నందు సంక్రాంతి సంబరాలలో భాగంగా 'మన సంస్కృతి కళా సంస్థ' ఆధ్వర్యంలో మన జానపద, సంస్కృతి, సాంప్రదాయ కళారూపాలు, భక్తి,భజన పాటల తోరణం కార్యక్రమం నిర్వహిస్తున్నామని మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రంగాని సహదేవనాయుడు,కలకట రెడ్డెప్ప,కోశాధికారి కె.భగీరథలు తెలిపారు. కావున నగరంలోని కళాపోషకులు, కళాభిమానులు, కవులు, రచయితలు, సంఘసేవకులు, సాహితీవేత్తలు,ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## తిరుపతి ఆర్టీసీ డి.ఎంచే ఆదర్శ ఉద్యోగికి సన్మానం!

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 6 ప్రభాతవార్త:**



తిరుపతి ఆర్టీసీ డిపోలో ఘాట్ రోడ్ సర్వీస్ నందు విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ ఎస్.డానియల్(ఎంప్లాయి నెంబర్ 552 940)ను డిసెంబర్ నెలకు సంబంధించి 5.06 కెఎంపిఎల్‌తో అత్యధికంగా ఇంధన పొదుపు సాధించినందుకు గాను,డిపో మేనేజర్ మేనేజర్ టి.బాలాజి అభినందనలు తెలిపారు.

## శ్రీశక్తి పీఠంలో సహస్ర సువాసిని పూజ

-మాతాజీ ఆశీర్వాదం అందుకున్న మంత్రి ఆర్‌కె రోజా

రామచంద్రాపురం, జనవరి 6 ప్రభాతవార్త:



రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠంలో శుక్రవారం సహస్ర సువాసినీ పూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పర్యాటక, సాంకేతిక శాఖ మంత్రి ఆర్‌కె రోజా సువాసిని పూజలో పాల్గొని శ్రీ మాతాజీ రమ్యానంద భారతి ఆశీస్సులు పొందారు. శ్రీశక్తి పీఠం వ్యవస్థాపకులు శ్రీసిద్దేశ్వరానంద మహాభారతి స్వాముల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పరమ పవిత్రమైన శ్రీశక్తి పీఠాన్ని మన ప్రాంతంలో నెలకొల్పడం అదృష్టమన్నారు. లోక క్షేమం కోసం ఎన్నో యాగాలు, క్రతువుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వహకులు శ్రీకాంత్, సాయికుమార్, రమేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు మాజీ సిజెఐ

తిరుచానూరు,జనవరి 6 ప్రభాతవార్త:



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మ వారిని శుక్రవారం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.వీరికి ఆలయం వద్ద టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి,జెఈఓ వీరబ్ర హ్మం,అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ధ్వజస్థభం మొక్కు కున్న అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద ఆశీర్వాదం చేశారు.అనంతరం వైవి.సుబ్బారెడ్డి శేషవస్త్రంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వీరరాజు,ఆలయ ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఈఓ శాంతి, సూపరింటెండెంట్, విజిఓ మనోహర్,ఏవిఎస్ఓ శైలేంద్రబాబు,ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్సు ఓలింపియాడ్ పరీక్షల్లో దస్కూల్ విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త :



జాతీయ సైన్సు ఓలింపియాడ్ పరీక్షల్లో దస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనపర్చినట్లు కరస్పాండెంట్ జనార్దన్‌రావు జె.పవార్ తెలిపారు. జాతీయ స్థాయిలో డిల్లీవారిచే ప్రతి ఏడాది నిర్వహించే నేషనల్ సైన్సు ఓలింపియాడ్ పరీక్షల్లో దస్కూల్ విద్యార్థులు సామాన్యశాస్త్రం తమ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. జాతీయ స్థాయి సైన్సు ఒలింపియాడ్ మొదటి స్థాయి పరీక్షల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 25మంది రెండోస్థాయి పరీక్షకు ఎంపికైనట్లు తెలిపారు. వీరందరు ఫిబ్రవరిలో నిర్వహించే రెండోస్థాయి పరీక్షల్లో పాల్గొంటారన్నారు. సైన్సు పాఠ్యాంశాలలో అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంతో భవిష్యత్తులో మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి ఉన్న విద్యను అభ్యసించడానికి ఉపయోగపడుతుందన్నారు. మొదటి స్థాయి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కరస్పాండెంట్ జనార్ధనర్‌రావు జె.పవార్, ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పాడియాట్రి ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించిన డా॥ఆర్.కె!

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 6 ప్రభాతవార్త:

ప్రపంచ శ్రేణి దయాబెటిక్ ఫుట్,పాడియాట్రి చికిత్సా కేంద్రాన్ని డా॥రాజేష్ కేశవన్(ఆర్.కె) శుక్రవారం చెన్నైలో ప్రారంభించారు.ఈ అత్యాధునిక సదుపాయంలో ఉన్న గెయిట్ ఎనాలసిస్ ల్యాబ్‌ను పికె.శేఖర్‌బాబు ప్రారంభించారు.అనంతరం రాకేష్ ఝున్‌ఝున్‌వాలా విగ్రహాన్ని రేఖ ఝున్‌ఝున్‌వాలా ఆవిష్కరించడంతో పాటు,హైపర్ బేరిక్ ఆక్సిజన్ థెరఫి(హెచ్‌బిఓటి),ఆపరేషన్ థియేటర్,ఐసియు కాంప్లెక్స్‌లను సైతం ప్రారంభించారు.ఈ సందర్భంగా డా॥ఆర్.కె మాట్లాడుతూ ఈ పాడియాట్రి కేంద్రంలో 50కి పైగా పడకలు,రెండు ఆపరేషన్ థియేటర్లు, క్యాథ్‌ల్యాబ్‌తో పాటు 10 పాడియాట్రి కన్సల్టేషన్ రూములు సైతం పాదాల సమస్యలకు చికిత్స అందించడం కోసం అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులో ఉన్నాయన్నారు.నాణ్యమైన సంరక్షణలతో మిళితం చేయడంతో పాటుగా,పరిశోధనల ద్వారా రోగులకు మెరుగైన చికిత్స అందించాలన్నది డా॥ఆర్.కె.ఇన్‌స్టిట్యూట్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా,అంపుటేషన్ ప్రివెన్షన్ సెంటర్ వ్యవస్థాపక డైరెక్టర్ డా॥రాజేష్ కేశవన్,తదితరులు పాల్గొన్నారు.

## కరకట్టను పరిశీలించిన శాసనసభ్యుడు

శ్రీకాళహస్తి, జనవరి 6 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి సుందరీకరణ పనులను శుక్రవారం అధికారులతో కలసి శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి పరిశీలించారు.2019లో శాసనసభ్యుడుగా మధుసూధనరెడ్డి గెలిచినపుడు స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణ చేస్తామని ప్రకటించారు. ఈ నేపధ్యంలో దేవస్థానం అధికారులతో పలు మార్లు చర్చించినా ప్రయోజనం లేకపోవటంతో తుడా చైర్మెన్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఒప్పించి నిధులు సాధించారు. మొదటి దశలో రూ.7.5కోట్లతో టెండర్లు పిలిచి పనులకు శ్రీకారం చుట్టారు. అయితే నిబంధల తో పనులు చేపట్టడం ఆలస్యం అయ్యింది. పనులు చేపట్టి గోడ నిర్మాణం పూర్తి అయ్యింది. కట్టపక్కన మట్టి నింపే పనులు యుద్ధ ప్రాతిపదికపై జరుగుతున్నాయి.ఈ పనులను శుక్రవారం అధికారులతో కలసిశాసనసభ్యుడు పరిశీలించారు. మహాశివరాత్రి నాటికి పనులు పూర్తి చేసి భక్తులను ఆకట్టుకునే రీతిలో తీర్చి దిద్దాలని సూచించారు.ఇక ఇక్కడ చేపట్టాల్సిన పనులకు సంబంధించి సంబంధిత అధికారులకు సూచించారు.ఈ ప్రాంతాలు వృద్ధులకు వాకింగ్ ట్రాక్‌గాను, అలాగే చిన్నపిల్లల పార్కుకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని సూచించారు.గతంలో ఈ కట్ట దారుణంగా ఉండేది. మరుగుదొడ్డిగా ముళ్ళ పొదలకు నిలయంగా ఉండేది. ఈ దుస్థితిని గమనించిన శాసనసభ్యుడు సుందరీకరణకు పూను కున్నారు. పనులను పరిశీలించినవారిలోఇరిగేషన్ ఇఇ మదనగోపాల్, ఆలయ డిఇఇ మురళీధర్‌రెడ్డి,సిఐ అంజూ యాదవ్‌లు ఉన్నారు.

## బిడ్డల ప్రవర్తనలను తల్లిదండ్రులు గుర్తించాలి : ముఫ్తి షకీల్

శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త :

ఇంట్లో బిడ్డల ప్రవర్తనను తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని ముఫ్తి షకీల్ సాహెబ్ అన్నారు. తమిళనాడు ఇషారానికి చెందిన మత గురువు షకీల్ సాహెబ్ శుక్రవారం శ్రీకాళహస్తిలోని పలు మసీదులు,మద్రసాల్లో దార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేలాది మంది పాల్గొన్న జామియా మస్‌జిద్‌లో శుక్రవారంప్రత్యేక ప్రార్థనల్లో ఆయన ఆలోచనాత్మకమైన ప్రసంగాన్ని అందించారు. నేడు మన బిడ్డలు పరమత మోజులో పడుతున్నారంటే తల్లిదండ్రుల పర్యవేక్షణ కరువైందన్నారు. మన బిడ్డలు రాత్రి వేళల్లో సెల్ ఫోన్లలో ఏం చేస్తున్నారు. నెట్‌లో ఏం చేస్తున్నారనే పరిశీలన ఎంతో అవసరం అన్నారు. మన నిర్లక్ష్యమే మనకు శోకాల్ని మిగుల్చు తుందన్నారు. ఈ అంశానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రవక్తలు ఆచరించిన విధానాలను మన బిడ్డలకు వివరించాలి. మనమతానికి సంబంధించి అవగాహన లేకపోవటంతో పరమత మైకంలో పడిపోతున్నారని హెచ్చరించారు. ఈ ప్రమాదం నుంచి బయట పడాలి.ఇక సంప్రదాయ విద్యను అందించాలి.ఇస్లాం మతం మంచిని నేర్పుతుంది.దీనిమీద అవగాహన లేక ఆచరించలేకపోతున్నారు. ఇంట్లో తల్లిదండ్రులు దివ్యఖుర్‌ఆన్‌ను అధ్యయనం చేస్తే బిడ్డలకు వివరించవచ్చునన్నారు. అందుకే పాశ్చాత్యవిద్యతో పాటు సంప్రదాయ విద్యపై కూడా అవగాహన కల్పించాలి,తీరిక సమయాల్లో మద్రసాలకు పంపాలన్నారు.ముఖ్యంగా ఆడబిడ్డల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ నేపధ్యంలో షకీల్ సాహెబ్ మహిళల మద్రసాలోనూ, అలాగే పలు మసీదుల్లో ఆధ్యాత్మిక ప్రసంగాన్ని అందించారు.

## క్రికెట్ టోర్నమెంట్ గోడపత్రికలను ఆవిష్కరించిన ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త :



ఎంఎంసిఏ టి 20 జిల్లా క్రికెట్ టోర్నమెంట్ గోడపత్రికలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. తిరుపతి జిల్లా క్రికెట్ క్రీడాకారులకు మాత్రమే ఈ టోర్నమెంట్‌లో ప్రవేశం ఉంటుందని నిర్వాహకులు ప్రకటించారు.ఈ టోర్నమెంట్ ఈనెల 26న ఘనంగా ప్రారంభమౌతుందని పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 23 లోపల దరఖాస్తులు చేసుకోవాలని ఎంఎంసిఏ ఆర్గనైజర్ తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ ఆర్కాట్‌ముత్తు, ఆర్గనైజర్ మురళి, మోహన్ కుమార్, ప్రసాద్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# లారీల దొంగ అరెస్టు

### -లారీతో పాటు విలువైన స్టీలు కమ్మీలు స్వాధీనం
### -పోలీసులను అభినందించిన ఎస్పీ

రేణిగుంట, జనవరి 6 ప్రభాతవార్త:

తిరుపతి అర్బన్ ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట డీఎస్పీ రామచంద్ర పర్యవేక్షణలో అర్బన్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ ఈశ్వరయ్య చాకచక్యంగా వల పన్ని తమ సిబ్బందితో కలసి లారీ దొంగ అనిల్‌కుమార్(42)ను అదుపులోకి తీసుకుని ఒక లారీ చాలా విలువైన స్టీలు, కమ్మీలను శుక్రవారం స్వాధీనం చేసుకుని పోలీసులు అందరిమన్ననలు పొందుతున్నారు. వీటి విలువ లారీతో కలిపి సుమారు రూ.26,60,837లుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసుల కథనం మేరకు... మంగళవారం రాత్రి లారీ డ్రైవర్ సోమయ్య లారీలో సుమారు రూ.21,60,837 విలువైన స్టీల్, కమ్మీ లోడుతో గన్నవరం నుంచి తిరుపతికి బయలుదేరాడు. బుధవారం రాత్రి లారీ తిరుపతి జిల్లా నాయుడుపేట సర్కిల్ వద్దకు వస్తుండగా ఓ వ్యక్తి లారీని ఆపాడు. తాను కూడా లారీ డ్రైవర్‌గా పరిచయం చేసుకుని తిరుపతికి తీసుకెళ్లాల్సిందిగా కోరాడు.



అంగీకరించిన సోమయ్య అతని లారీలో ఎక్కించుకుని బయలుదేరాడు. లారీ రేణిగుంట మండలం గురవరాజుపల్లి వద్దకు వచ్చిన తరువాత లారీ డ్రైవర్ సోమయ్య టిఫిన్ చేసి వస్తానని లారీ దిగి హోటల్‌కి వెళ్లాడు. లారీలో ఉన్న వ్యక్తి లారీతో పరారయ్యాడు. వెంటనే సోమయ్య రేణిగుంట పోలీసులను ఆశ్రయించాడు. తక్షణం స్పందించిన అర్బన్ పోలీసులు తిరుపతి ఎస్పీ ఆదేశాల మేరకు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో లారీ తీసుకెళ్లిన వ్యక్తిని నాయుడుపేట సమీపంలోని మేనకూరు పెట్రోల్ బంకు వద్ద అదుపుతోకి తీసుకున్నారు. అతను దొంగలించిన లారీని స్టీల్ కమ్మీలతో సహా స్వాధీనం చేసుకుని రేణిగుంట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసుల విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి. అదుపులోకి తీసుకున్న వ్యక్తి కృష్ణా జిల్లా బాపులపాడు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అనిల్‌కుమార్‌గా తెలుసుకున్నారు. ఇతనిపై లారీలు, ఇతర వాహనాలు దొంగలించినట్లు వివిధ పోలీస్‌స్టేషన్‌ల్లో 19 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. చాకచక్యంగా వలన్ని లారీల దొంగను అదుపులోకి తీసుకున్న అర్బన్ పోలీసులను పోలీసు ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు.

## కోటపోలూరులో జిల్లా కలెక్టర్

సూళ్లూరుపేట, జనవరి 6 ప్రభాతవార్త :

సూళ్లూరుపేట మండల పరిధిలోని కోటపోలూరు గ్రామంలో శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పర్యటించారు. కోటపోలూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన సచివాలయంపై గతంలో హైకోర్టులో కేసు వేసి ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసు విచారణ నిమిత్తం హైకోర్టు ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కోటపోలూరు ఉన్నత పాఠశాల ఆవరణలోని సచివాలయాన్ని పరిశీలించి స్థానిక అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.రవికుమార్, ఎంపిడిఓ ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం ధ్యేయంగా సిఎం జగనన్న పాలన : ఎమ్మెల్యే

ఓజిలి, జనవరి 6 ప్రభాతవార్త :



ప్రజా సంక్షేమం ధ్యేయంగా సిఎం జగనన్న పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఓజిలి గ్రామంలో బీసీ కాలనీ, గిరిజన కాలనీ, హరిజనవాడ కాలనీ, అరుంధతి వాడ కాలనీ, ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల కష్ట సుఖాలను అడిగి అడుగడుగున అప్యాయత, అనురాగంతో పూల బాట వేసి ప్రజలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యేను ఆత్మ బంధువుగా భావించి కర్పూర హారతులుతో ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గ్రామ వాలంటీర్లు మీ దగ్గరకు వచ్చి మీకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ముమ్మడి సుబ్బారావు యాదవ్, బట్ట బ్రదర్స్ అనిల్ కుమార్ యాదవ్, పృద్వీ కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటమడుగు రవీంద్ర రాజు, సులూరుపేట ఆర్డిఓ కిరణ్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ డి. లాజరస్, ఎంపిడిఓ రజినీకాంత్, నాయుడు పేట సీఐ వైవి సోమయ్య, బట్ట బ్రదర్స్ అనిల్ కుమార్ యాదవ్, పృధ్వి కృష్ణ యాదవ్, ఎస్ఐ సి. కృష్ణా రెడ్డి, దేశి రెడ్డి మధుసూధన్ రెడ్డి, సర్పంచ్ గోవిందయ్య, షేక్ ఖాధర్ భాష, ఉచ్చూరు హరి రెడ్డి, వామన్ రాజు, పాదర్తి హరినాథ్ రెడ్డి, దామోదర్ రాజు, ముమ్మడి జయరామయ్య, పండ్లూరు వేణు, మండలాలకు సంబంధించిన అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడికక్కడ తెలుగుతమ్ముళ్ల నిలువరింత.. గ్రామాల్లో పోలీసుల మోహరింపు

గుడుపల్లె, జనవరి 6 ప్రభాతవార్త



ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు గుడుపల్లె పర్యటన కొంత ఉద్రిక్తత మధ్య కొనసాగింది. తొలిరోజు చం ద్రబాబు నాయుడు ప్రచార రథంను స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆ వాహనంను అప్పగించాలని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పోలీసులను కోరారు. అయితే వాహనం చంద్రబాబుకు పోలీసులు ఇవ్వలేదు. దీంతో చంద్రబాబు తన కారవాన్ వాహనంను స్వయంగా పైకెక్కి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మరో పక్క కుప్పం నుంచి గుడుపల్లె మార్గం మొత్తం పోలీసులతో నిండిపోయింది. గ్రామీణ లింక్ రోడ్ల వద్ద ప్రజలు, కార్యకర్తలు రోడ్డుపై రాకుండా పోలీసులు పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటుచేశారు. తమ అధినేత పర్యటనకు వెళ్తుంటే అడ్డుకుంటారా అని కార్యకర్తలు పలు గ్రామాల్లో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. గుడుపల్లెలో అయితే భారీగా పోలీసులు మోహరించారు.

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి గాలి భానుప్రకాష్

పుత్తూరు, జనవరి 6 ప్రభాతవార్త :



రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ తెలిపారు. వైసిపి ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత వెల్లువగా వుందని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మట్టి, ఇసుక, గ్రావెల్ వంటి ప్రకృతి సంపదను దోపిడీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన లేదని, నిర్బంధ పాలన కొనసాగుతోందన్నారు. పోలీసులను కూడా రౌడీల్లాగా వాడుకుంటూ పక్షపాత వైఖరితో చర్యలు చేపడుతున్నారని తెలిపారు. జిఓ నెంబరు 1 జారీ చేసిన తర్వాత రోజే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాజమండ్రిలో ర్యాలీ, బహిరంగ సభలు నిర్వహించారని తెలిపారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి మాత్రం ఆ జిఓను అమలు చేస్తున్నారన్నారు. కుప్పంలో చంద్రబాబునాయుడు పర్యటనకు 1500 మంది పోలీసులను మోహరించడం నియంతృత్వ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. నగరిలో గంజాయి విచ్చలవిడిగా చలామణీ అవుతోందని ఆరోపించారు. పేకాల క్లబ్బులు యధేచ్ఛగా నడుస్తున్నాయన్నారు. పోలీస్ శాఖ శాంతి,భద్రతలు నిర్వహణలో విఫలమవుతోందన్నారు. ప్రజల కట్టే పన్నుల నుంచి జీతాలు తీసుకుంటూ పోలీస్ అధికారులు వైసిపికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి ఆర్.కె.రోజా ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, తాను చేసిన అభివృద్ధి పనులు చెప్పుకోవడం మానేసి, ఇష్టానుసారంగా అసభ్య పదజాలం వినియోగిస్తున్నారన్నారు. సమావేశంలో టిడిపి చిత్తూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపిపి గంజి మాధవయ్య, బిసి సెల్ అధ్యక్షుడు సిహెచ్.షణ్ముగరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు డి.ఎస్.గణేష్, రూరల్ మండల అధ్యక్షుడు రవికుమార్, మునిసిపల్ మాజీ ఛైర్మన్ బి.ఆర్.యుగంధర్, ఇంకా నాయకులు బాలాజీ, శ్రీరామ్, విక్కీ రాయల్, మణి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధగిరిలో వైభవంగా పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, జనవరి 6 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రతి నెలా ఆలయంలో పౌర్ణమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఆలయ ఛైర్మన్ పి.సురేంద్రారెడ్డి, ఈఓ నూకా వెంకట సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలా చార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈసందర్భంగా అలంకరించిన స్వామివారిని ప్రత్యేక పల్లకిపై వుంచి ఆలయం, సంజీవరాయని పుష్కరిని చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. అలాగే భక్తుల కాలక్షేపం నిమిత్తం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పి.సురేంద్రారెడ్డి, ఈఓ సుబ్బారెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో శాస్త్రసోక్తంగా సత్యనారాయణవ్రతం

కాణిపాకం, జనవరి 6 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో శుక్రవారం సత్యనారాయణ వ్రతంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఈవ్రతాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సత్యనారాయణస్వామి వ్రత మహత్యాన్ని అర్చకులు భక్తులకు వివరించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అలాగే రాత్రి అలంకరించిన స్వామి, అమ్మవార్లను గరుడవాహనం వుంచి గరుడ సేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## రాస్ సేవలు అభినందనీయం

– కెనరా బ్యాంకు మేనేజర్ శివశంకర్

రేణిగుంట, జనవరి 6 ప్రభాతవార్త:



రాష్ట్రీయ సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని కరకంబాడి బ్రాంచి కెనరా బ్యాంక్ మేనేజర్ శివశంకర్ అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి స్వర్గీయ డాక్టర్ గుత్తా మునిరత్నం 87వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్టు, ఇందిరానగర్ కరకంబాడి రాష్ట్రీయ సేవా సమితి కార్యాలయంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు ఉచితంగా అందజేశారు. 250 మందికి కంటి పరీక్షలు చేసి 30 మందికి శస్త్ర చికిత్స కోసం అరవింద ఆస్పత్రికి తరలించి శనివారం ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నట్లు రాస్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో రాస్ ప్రాజెక్టు మేనేజర్ జయచంద్రనాయుడు, ట్రస్టు ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్, శ్రీ అరవింద ఆస్పత్రి డాక్టర్ నందిని, డా. సమీరా, దినేష్ బృందం, సంఘాల క్లస్టర్ లీడర్లు, ట్రస్టీలు సుబ్బరత్నమ్మ, సుజాత, నిత్య సుధా, శ్యామల, వెంకట్‌కుమార్, గౌతమి, ఇంధుమతి, జ్యోతి, నాగమణి, స్వాతి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లమేడులో ఇదేం ఖర్మ.. కార్యక్రమం

తొట్టంబేడు, జనవరి 6 ప్రభాతవార్త :



ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచుకు న్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడు, మండల అధ్యక్షుడు గాలి మురళీనాయుడులు సంయుక్తంగా అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌లు ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని పిల్లమేడు పంచాయతీలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు మాట్లాడుతూ స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, దివంగతనేత ఆలయ ఛైర్మన్ పోతుగుంట గురవయ్యానాయుడుల సహకారంతో అభివృద్ధి చెందిందని, అయితే ప్రస్తుతం రోడ్లు, పారిశుద్యం అధ్వాన్నంగా ఉన్నాయని ప్రజలు తెదేపా నాయకులుకు వివరించారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి మెరిమివెంకటసుబ్బయ్య, సురేష్‌బాబు, వెంకటాచలం, బాలకృష్ణ,బాలరాజు,వెంకటరమణయ్య,మోహన్,రత్నయ్య,మహిళా నాయకురాలు నాగూరమ్మ, గోవర్ధన్, గోపాల్,ధనంజయులు,సిద్ధయ్యమణి,కొండయ్య,తిరుపతిపార్లమెంటుఅధికార ప్రతినిధి రాఘవులుయాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్‌నాయుడు, మాజీ వైస్‌ఎంపిపి చంద్రారెడ్డినాయకులుపాల్గొన్నారు

## తిరుచ్చిపై ఊరేగుతున్న పద్మావతి అమ్మవారు..

తిరుచానూరు,జనవరి 6 ప్రభాతవార్త:



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం ఆలయ మాడవీదు ల్లో తిరుచ్చి వాహనంపై విహరించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారిని నిత్య సేవల అనంతరం అలంకారం చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మద్యా హ్నం అమ్మవారి ఉద్యానవనంలో ఉత్సవ మూర్తులకు అర్చక స్వాములు ఘనంగా అభిషేకం నిర్వహించారు.సాయంత్రం వాహనమండపంలో సహస్ర దీపాలంకరణసేవ నిర్వహించారు.అనంతరం ప్రత్యేక అలంకారంలో ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు దాము,ప్రసాద్,ఏవిఎస్ఓ శైలేంద్రబాబు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా అరికట్ల ఉత్సవం

శ్రీకాళహస్తి,జనవరి 6 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో అర్చకులు, పరచారకులకు సంబంధించిన ముఖ్యమైన ఉత్సవం అరికట్ల ఉత్సవం.ఈ ఉత్సవానికి సంబందించి ఆర్చకులు ఇలా వివరిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో అరికట్ల ఉత్సవంకు సంబంధించి శుక్రవారం ఆలయంలో సంబరాలు చోటు చేసుకున్నాయి. చొక్కాణి సందర్భంగా శివయ్యకు అగ్నితో ఆరాధించే విధానం ఒకటి ఉంది. ఈ మేరకు గత నెల చొక్కాణి ఉత్సవం నిర్వహించారు. తాటిమాను కాల్చిన తరువాత మిగిలిన కాలిన మొక్కలు తాటిచెట్టు నాటిన గుంతలో వేసి పూడ్చి పెడతారు.స్వామి జన్మనక్షత్రం ఆరుద్ర రోజు 'అరికట్ల ఉత్సవాన్ని'అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవంను ఇలా సాగించారు. ఆలయంలోని కంచుగడప వద్ద వెలసిన వినాయక ఆలయం నుంచి తొమ్మిది దుత్తల్లో నేతిని నింపుకొని పరిచారకులు,అర్చకులు నృత్యాలు, నాట్యాలుచేస్తూ ఆడుతూ పాడుతూ వచ్చారు. మొదట మూడు



దుత్తలో నేతిని నింపి నందివిగ్రహం వద్ద చొక్కాణి చెట్టు కాల్చిన చోటకు తీసుకొచ్చారు.అక్కడ నేతిని పగలగొట్టారు.అలా మూడు సార్లు తొమ్మిది దుత్తల్లో నేతితో ఆలయ ఆవరణలో ఉత్సవం నిర్వహించారు. ఇలా చొక్కాణి గుంటలో వేసిన మొక్కలపై నేతిని పోసి హోమాలు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్,తిరుత్తణి నుంచి వచ్చిన దీక్షా గురుకుల్ తిరుబాక్కరం, ఆలయ అర్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్‌లు పాల్గొన్నారు. ఆలయ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరాజులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు కొండూరు సునీత,పసల సుమతి,లక్ష్మీ,రమాప్రభప్రత్యేక ఆహ్వానితులు శ్రీదేవి, పట్టణంలోని నంద మెడికల్స్ అధినేత నరసింహారాజు (నంద) పాల్గొన్నారు.

**గ్రామోత్సవం:**

అరుద్ర నక్షత్రం సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి జన్మదిన సంబరాలు ఘనంగానిర్వహించారు.ఉదయం నుంచి ఆలయంలో ధార్మికత వెల్లివిరిసింది. ఓ వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించారు. ఆరికట్లఉత్సవం తరువాత స్వామి అమ్మవార్లను పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు.